# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2                                                    30, డిసెంబరు, 2014

సింగరేణి కాలరీస్ లిమిటెడ్ సి.ఎం.డి.గా ఐ.ఎ.ఎస్. అధికారి నడిమట్ల శ్రీధర్‌ను తెలంగాణ ప్రభుత్వం  నియమించింది. దీనికి సంబంధించిన ఉత్తర్వులపై ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మంగళవారం సంతకం చేశారు.  శ్రీధర్‌ను పిలిచి ముఖ్యమంత్రే స్వయంగా నియామకం విషయం ప్రకటించారు.  తనకు అవకాశం కల్పించినందుకు శ్రీధర్ ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలోని నాలుగు జిల్లాల్లో విస్తరించిన సింగరేణి కాలరీస్‌ను పటిష్టమైన సంస్థగా తిర్చిదిద్దాలని ముఖ్యమంత్రి అన్నారు. సింగరేణి లాంటి ప్రతిష్టాత్మకమైన సంస్థకు తెలంగాణ బిడ్డను చైర్మన్ చేయడం వ్యక్తిగతంగా ఆనందంగా ఉందని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా కలెక్టరుగా పనిచేస్తున్న 1997 బ్యాచ్‌కు చెందిన శ్రీధర్ గతంలో వరంగల్, కృష్ణా, అనంతపూర్ కలెక్టరుగా, సిఎంఓ ప్రత్యేక కార్యదర్శిగా, కాకినాడ పోర్ట్స డైరెక్టర్‌గా, ఉట్నూరు ఐటిడిఎ పిఓగా, నెల్లూరు జాయింట్ కలెక్టరుగా, రాజమండ్రి సబ్ కలెక్టర్‌గా పనిచేశారు.  శ్రీధర్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ శర్మ, సిఎంఓ ముఖ్య కార్యదర్శి నర్సింగ్‌రావు తదితరులు అభినందించారు.

---------------------------------------------------

సిపిఆర్ఓ టు సిఎం